6న క్షేత్ర స్థాయి పర్యటన

బెల్లంపల్లి, ఫిబ్రవరి 3: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని రెండు విభాగాల సైన్స్ విద్యార్థులు ఈ నెల 6న క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లనున్నట్లు ప్రిన్సిపాల్ టీ ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. జువాలజీ, బాటనీ విభాగాల ఆధ్వర్యంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీలత, లెక్చరర్ డీ.తిరుపతి ఆధ్వర్యంలో చెన్నూర్‌లోని మల్బరీ ప్లాంటేషన్‌ను సందర్శించనున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత సిల్క్ బోర్డు అధికారుల అనుమతి తీసుకున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
ejobs Apply Now
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

తెలుగులో ఉచిత ఖుర్ఆన్ కొరకు
ఫోన్ చేయండి
1800 572 3000
సమస్యలన్నిటికీ పరిష్కారం దైవసందేశం ద్వారానే సాధ్యం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, జడ్చర్ల: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

సైన్స్‌పై ఆసక్తి పెంచడానికే చెకుముకి పోటీలు

- రాష్ట్ర స్థాయిలోనూ జిల్లా విద్యార్థులు ప్రతిభ చూపాలి
- డీఈవో యాదయ్య

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 3 : విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు సైన్స్‌పై ఆసక్తిని పెంచడానికి చెకుముకి సైన్స్ పోటీలు దోహదం చేస్తాయని జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్‌లో శని వారం పాఠశాల, మండల స్థాయి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న ఈ టాలెంట్ టెస్ట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఎన్నో నూతన ఆవిష్కరణలకు, పిల్లల్లో నైపుణ్యత పెరిగేందుకు దోహదపడుతుందన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిష్టయ్య, ఎంఈవో జాడి పోచయ్య, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, సమగ్ర శిక్షా కో ఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు బత్తిని దేవన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ రేగండ్ల ఉపేందర్, శ్రీకాంత్, కూన రవికుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఈవో యాదయ్య, బత్తిని దేవన్న

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు వీరే...

జిల్లా స్థాయి చెకుముకి పోటీల్లో ప్రభుత్వ పాఠశాలలు తెలుగు మీడియం నుంచి జన్నారం మండలం కిష్టాపూర్ పాఠశాల విద్యార్థులు లాసెట్టి శ్వేత, జీ అరవింద్ గౌడ్, ఆర్ విష్ణువర్ధన్‌లు ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంగ్లీష్ మీడియంలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ బాలికలు జోయ, ఇన్నా తహ్రీన్, షబనాజ్, ప్రైవేట్ పాఠశాలల్లో చెన్నూర్ మండలం చిన్నముస్సి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు వీ సాత్విక, సియా గిల్దా, హర్షిత్ దేవరాజ్‌లు ప్రతిభ కనబర్చారు. వీరంతా త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.

జన్నారం విద్యార్థుల ప్రతిభ

జన్నారం, ఫిబ్రవరి 3 : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని కిష్టాపూర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు విష్ణువర్ధన్, అరవింద్, అక్షయ ప్రతిభను కనబర్చి జిల్లా స్థాయి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండు రాజన్న తెలిపారు. ఇన్‌స్పైర్ పోటీలో మౌనిక రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

షార్ట్ సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం

మందమర్రి, ఫిబ్రవరి 3: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ జోన్ కాలనీలో మసీదు ఎదుట ఆటో డ్రైవర్ ఇప్ప ప్రభాకర్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో శని వారం సాయంత్రం అగ్ని ప్రమాదం సంభవించింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో మంటలు చెలరేగి సామగ్రి దగ్ధమైంది. ఇంట్లో నుంచి పొగలు రావడాన్ని గమనించిన స్థానికులు ప్రభాకర్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తలుపులు తెరచి చూడగా ఇంట్లో గల టీవీ, దుస్తులు, నిత్యావసర వస్తువులు, కర్ర సామగ్రి, ఇతర వస్తువులు దగ్ధమయ్యాయి. సుమారు రూ.2 లక్షల నష్టం వాటిల్లిందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

అగ్ని ప్రమాద బాధితుడికి నిత్యావసర సరుకులు పంపిణీ

కోటపల్లి, ఫిబ్రవరి 3 : కోటపల్లి మండలం జనగామ గ్రామానికి చెందిన చెన్నూరి పోచం ఇల్లు అగ్ని ప్రమాదంలో దగ్ధమవడంతో అతనికి చెన్నూర్ అన్నపూర్ణ ఆశ్రమం, అవోపా అండగా నిలిచింది. నిత్యావసర సరుకులతో పాటు దుస్తులను చెన్నూర్ అన్నపూర్ణ ఆశ్రమం, అవోపా నాయకులు అందజేశారు. పోచం కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు.

నిత్యావసర సరుకులు అందించిన అవోపా నాయకులు

జీవితంపై విరక్తితో ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్య

తాండూర్, ఫిబ్రవరి 3 : జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మాదారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాండూరు మండలం మాదారం టౌన్‌షిప్‌నకు చెందిన పులి చంద్రశేఖర్(40) ఆర్మీలో పని చేసి ఉద్యోగ విరమణ పొందాడు. కొంత కాలంగా మద్యానికి బానిసై భార్య లావణ్య, పిల్లలతో తరచూ గొడవ పడుతూ ఇంట్లో నుంచి వెళ్లిపోయేవాడు. మూడు నెలల క్రితం ఇంట్లో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. శనివారం మాదారం టౌన్‌షిప్ అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరేసుకొని కుళ్లిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. అక్కడ పడి ఉన్న బ్యాం కు పాసుపుస్తకం, పేపర్లను పరిశీలించగా మాదారానికి చెందిన చంద్రశేఖర్‌గా గుర్తించారు. భార్య లావణ్య అక్కడికి చేరుకొని చనిపోయింది తన భర్తేనని తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ పెద్దయ్య పేర్కొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

సీసీసీ నస్పూర్, జనవరి 3: సీసీసీ నస్పూర్ వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శరత్ మ్యాక్స్‌విజన్ కంటి దవాఖాన వైద్యులు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శనివారం ఆలయ ప్రాంగణంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి రోగులకు కంటి పరీక్షలు చేశారు. తెల్లరేషన్‌కార్డు ఉన్న వారు తమ హాస్పిటల్‌కు వస్తే ఉచితంగా వైద్యం అందించి, మందులు అందిస్తామని క్యాంపు కో ఆర్డినేటర్ సాయివినయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాల్వ శ్రీనివాస్, మల్లికార్జున రావు, పేరం రమేశ్, కుమారస్వామి, నాగేశ్వర్, సత్యనారాయణ, శ్రీనివాస్, దవాఖాన సిబ్బంది వంశీ, శ్రావణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

8న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

చెన్నూర్, ఫిబ్రవరి 3: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెన్నూర్ పట్టణంలో 8న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం వెంకటేశ్వర్ శనివారం తెలిపారు. రేకుర్తి కంటి దవాఖాన వైద్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అవసరం ఉన్నవారిని గుర్తించి వెంటనే కరీంనగర్ రేకుర్తికి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేయించనున్నట్లు తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చేవారు తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, సెల్ నంబర్, రెండు దుప్పట్లు, ఒక ప్లేటు, గ్లాసు వెంట తీసుకరావాలని పేర్కొన్నారు.

గూడాల్లో పాఠశాలలు మంజూరు చేయాలి

దండేపల్లి, ఫిబ్రవరి 3: దండేపల్లి మండలంలోని చెల్కగూడ జీపీ పరిధిలో గల ఇప్పలగూడలో పాఠశాల మంజూరు చేయాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భూక్యా రూప్లా నాయక్, బానావత్ ప్రకాశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జీపీ పరిధిలోని రెండు గూడాల్లో పాఠశాల లేక బడీడు పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇతర పాఠశాలలకు వెళ్లడానికి దూరభారం అవుతుందన్నారు. మండలంలోని అన్ని జీపీల్లో పాఠశాలలో ఉన్నాయని, చెల్కగూడలో కూడా ప్రాథమిక పాఠశాల ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

బకాయిలు విడుదల చేయాలి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 3: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బకాయిలు చెల్లించకపోవడంతో చాలా మంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు వంశీ, బిందు, గీత, సాగరిక, శ్రీకాంత్, సాగర్, స్రవంతి, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయస్థాయి యోగా, క్రికెట్ పోటీలు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 3: కాకా వెంకటస్వామి స్మారకార్థం ఆదివారం ఉదయం 10 గంటలకు ఆర్యవైశ్యభవన్‌లో జాతీయ స్థాయి యోగా, కరాటే చాంపియన్‌షిప్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ చైర్మన్ మునిమంద రమేశ్ తెలిపారు. పోటీలను ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గడ్డం వివేక్, కాకా వెంకటస్వామి ఫౌండేషన్ గడ్డం వంశీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభిస్తారని పేర్కొన్నారు. క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేడు చెన్నూర్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 3: చెన్నూరు మాజీ శాసన సభ్యుడు, మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాల్క సుమన్ అధ్యక్షతన క్యాతనపల్లి మున్సిపాలిటీలోని తన స్వగృహం వద్ద బీఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం (ఆదివారం) ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు నిరంజన్‌రెడ్డి హాజరు కానున్నారు. చెన్నూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, యువజన, విద్యార్థి, మహిళా, సోషల్ మీడియా వారియర్స్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, పాత్రికేయులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

నేడు రైతు అవగాహన సదస్సు, ప్రదర్శన

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 3 : పట్టణంలోని పద్మనాయక కల్యాణ మండపంలో ఈ నెల 4న రైతులకు అవగాహన సదస్సుతోపాటు ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యులు పేర్కొన్నారు. శనివారం విలేకరులతో వారు మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సు, ప్రదర్శనలో సమీకృత వ్యవసాయం, మిద్దె, పెరటి కూరగాయల పెంపకం, పాడి, గొర్రెల పెంపకం, వివిధ రకాల సేంద్రియ ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని, కొత్త వంగడాలపై అవగాహన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పీఎస్ఆర్, కలెక్టర్ సంతోష్, జిల్లా వ్యవసాయాధికారి కల్పన, జిల్లా ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్‌తో పాటు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, నాబార్డు ఎండీ, డైరెక్టర్, జిల్లా లీడ్‌బ్యాంకు మేనేజర్ తదితరులు హాజరుకానున్నారని, రైతులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యులు గోనె శ్యాంసుందర్ రావు, వినయ్ ప్రకాశ్, శ్రీనివాస రావు, బొడ్డు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోటపల్లి, ఫిబ్రవరి 3 : చెన్నూర్-కోటపల్లి మధ్యన 33 కేవీ లైన్ మరమ్మతుల దృష్ట్యా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కోటపల్లి, దేవులవాడ, ఆలుగామ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలివేయనున్నట్లు తెలిపారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ముమ్మరంగా డ్రైనేజీ నిర్మాణ పనులు

చెన్నూర్ రూరల్, ఫిబ్రవరి 3 : చెన్నూర్ మండలంలోని కొమ్మెర గ్రామంలో ఎంపీపీ నిధులు రూ.6లక్షల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గ్రామంలో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించేందుకు ఎంపీపీ మంత్రి బాపు తన నిధుల నుంచి రూ.6లక్షలు కేటాయించగా పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

నియామకం

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 3 : జాతీయ బీసీ సంక్షేమ సంఘం హాజీపూర్ మండల కన్వీనర్‌గా కే కృష్ణమూర్తిని నియమిస్తున్నట్లు జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉదారి చంద్రమోహన్ గౌడ్ తెలిపారు. బీసీల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని కృష్ణమూర్తి తెలిపారు.

అంబులెన్స్‌లో ప్రసవం

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 3: వేమనపల్లి మండలం బమ్మెన గ్రామానికి చెందిన బొట్టు కిష్టయ్య భార్య బొట్టు పద్మ (మూడవ కాన్పు) పురిటినొప్పులు రాగా బెల్లంపల్లి ప్రభుత్వ దవాఖానకు వచ్చింది. అక్కడి వైద్యులు పరీక్షించి మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు రెఫర్ చేశారు. 108 ఆంబులెన్స్‌లో తరలిస్తుండగా పులిమడుగు గ్రామ సమీపానికి రాగానే పురినొప్పులు అధికమవడంతో సిబ్బంది పురుడుపోశారు. పద్మ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారు. ఈఎంటీ డీ ఆత్మారావు, పైలెట్ ఎండీ ఆసీఫ్‌పాషా, బంధువులు ఉన్నారు.

సింగరేణి

రిటైర్డ్ కార్మికుల పింఛన్ సవరణకు బొగ్గు మంత్రిత్వ శాఖ హామీ

- 12న జంతర్ మంతర్ వద్ద ఆందోళన వాయిదా
- సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంచందర్‌రావు

సమావేశంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారులు, నాయకులు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 3 : దేశ వ్యాప్తంగా ఉన్న బొగ్గు గని రిటైర్డ్ కార్మికుల పింఛన్ సవరణకు కేంద్ర ప్రభుత్వం, బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారులు పరిశీలిస్తున్నారని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజ్ రాంచందర్‌రావు పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఢిల్లీలో ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగిందని తెలిపారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపిందర్, బ్రార్, ఆలిండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ పీకే సింగ్ రాథోడ్, ఢిల్లీ శాఖ అధ్యక్షుడు అబ్దుల్ కలాం, ఉపాధ్యక్షుడు బీకే శ్రీ వాత్సవ చర్చలు జరిపారని తెలిపారు. రిటైర్డ్ కార్మికుల పింఛన్ పెంపు, సవరణకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు పరిశీలిస్తున్నదని పేర్కొన్నారు. ఈ నెల 12న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బొగ్గు గని రిటైర్డ్ కార్మికుల నిరసన, ధర్నా వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. బొగ్గు గని రిటైర్డ్ కార్మికులు నాలుగేళ్లుగా చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కే రోజులు వస్తున్నాయన్నారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్, ఆలిండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ పీకే సింగ్ రాథోడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పరిష్కరించలేదంటే ఆందోళనలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భూపల్లి బానయ్య, ఉపాధ్యక్షుడు కే బీరయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్, సంయుక్త కార్యదర్శి ఎంస్ నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

రక్షణ విషయంలో నిర్లక్ష్యంగా ఉండద్దు

- సేఫ్టీ రీజియన్ జీఎం గుప్తా

మాట్లాడుతున్న సేఫ్టీ రీజియన్ జీఎం గుప్తా

కాసిపేట, ఫిబ్రవరి 3 : సింగరేణి ఉద్యోగులు రక్షణ విషయంలో నిర్లక్ష్యంగా ఉండద్దని సేఫ్టీ రీజియన్ జీఎం కేహెచ్ఎన్ గుప్తా పేర్కొన్నారు. శనివారం మందమర్రి ఏరియాలోని కాసిపేట 1వ గనిపై రక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేహెచ్ఎన్ గుప్తా హాజరై గత సంవత్సరం జరిగిన ప్రమాదాలు, దానికి గల కారణాలు, నివారణ మార్గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ రామదాసు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, గని మేనేజర్ అల్లావుద్దీన్, రక్షణాధికారి సునీల్ కుమార్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీ నారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

దవాఖానలో సమస్యలు పరిష్కరించాలి

- ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య

దవాఖాన సూపరింటెండెంట్‌తో మాట్లాడుతున్న సీతారామయ్య

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 3: రామకృష్ణాపూర్ ఏరియా దవాఖానలో వైద్యుల కొరత, మందుల కొరతను తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య ఆధ్వర్యంలో గుర్తింపు సంఘం నాయకులు ఏరియా హాస్పిటల్ సందర్శించి ఉద్యోగులను అడిగి పలు సమస్యలు తెలుసుకున్నారు. వైద్యులు, మందుల కొరతను తీర్చాలని దవాఖాన సూపరింటెండెంట్ ఉష దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఐటీయూసీ సెంట్రల్ కమిటీ సెక్రటరీ ఎండీ అక్బర్ అలీ, మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ఆర్కేపీ బ్రాంచ్ కార్యదర్శి ఆంజనేయులు, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్ తదితరులున్నారు.

సింగరేణి అధికారికి సన్మానం

సీసీసీ నస్పూర్, జనవరి 3: ఉద్యోగ విరమణ పొందుతున్న సింగరేణి జూనియర్ సివిల్ ఇంజినీర్ ఎంఎస్ఆర్‌కే ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. శనివారం సీఎంఓఏఐ శ్రీరాంపూర్ యూనిట్ ఆధ్వర్యంలో సీసీసీ నస్పూర్ ఎల్లందు క్లబ్‌లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి, సింగరేణి అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కే వెంకటేశ్వర్‌రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధులు సన్మానించారు. సీఎంవోఏఐకి ఇటీవల నిర్వహించిన ఎన్నికలకు ముందు శ్రీరాంపూర్‌లో సేవలందించిన అధ్యక్షుడు అబ్దుల్ ఖాదీర్, సంయుక్త ప్రధాన కార్యదర్శి రమేశ్‌బాబు, కోశాధికారి దేవేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సేవా అధ్యక్షురాలు రాధాకుమారి, అధికారుల సంఘం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఏవీ రెడ్డి, ప్రతినిధులు చంద్రశేఖర్, మహేశ్, కిరణ్‌కుమార్, భీమన్న, గౌస్‌పాషా, రాము, కోటేశ్వర్‌రావు, తదితరులున్నారు.

వృత్తి శిక్షణ తరగతులు ప్రారంభం

శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్న సేవా ఉపాధ్యక్షురాలు ఎం నళిని

తాండూర్, ఫిబ్రవరి 3 : మాదారం టౌన్‌షిప్‌లోని సింగరేణి సేవా సమితి భవనంలో ఉచిత బ్యూటీషియన్, మగ్గం శిక్షణ తరగతులను శనివారం బెల్లంపల్లి ఏరియా సేవా సమితి ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఎం నళిని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు సింగరేణి సంస్థ వృత్తి శిక్షణ కోర్సులు జూట్ బ్యాగులు, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, డ్రైవింగ్ శిక్షణ ఇప్పిస్తుందన్నారు. ఎస్వోటూ జీఎం మచ్చగిరి నరేందర్ మాట్లాడుతూ..వృత్తి శిక్షణ కోర్సుల కోసం సింగరేణి సంస్థ లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నదని వీటిని సద్వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ సేవా సభ్యులు కోమల, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ప్రశాంత్, సేవా సమితి అండ్ కమ్యునికేషన్ కో ఆర్డినేటర్ కొండ అంజయ్య, తదితరులున్నారు.

pnb రుణాల సేవలందించు పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
సర్కిల్ కార్యాలయం, సికింద్రాబాద్ సర్కిల్, 103, డోర్ నం.8-2-248/A, మహర్షి హౌస్, రోడ్ నం.3, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500034.
ఫోన్ నం. 040-23147022, ఫ్యాక్స్: 040-23351191, ఇ-మెయిల్: cosecrec@pnb.co.in
తేది: 01-02-2024

డిమాండ్ నోటీస్
రుణగ్రహీత / తనఖాదారు / హామీదారుకు 60 రోజుల నోటీసు

దిగువ వారికి: 1) శ్రీ తోట కిరణ్ కుమార్ (రుణగ్రహీత), D.No. 20-471, కాలేజ్ రోడ్, గర్మిళ్ళ, మంచిర్యాల, తెలంగాణ-504208,
2) శ్రీమతి తోట రాజ్యలక్ష్మి (సహ-రుణగ్రహీత), D.No. 20-471, కాలేజ్ రోడ్, గర్మిళ్ళ, మంచిర్యాల, తెలంగాణ-504208,
3) శ్రీ తోట సాంబయ్య (తనఖాదారు & సహ-రుణగ్రహీత), D.No. 20-471, కాలేజ్ రోడ్, గర్మిళ్ళ, మంచిర్యాల, తెలంగాణ-504208,
4) శ్రీమతి తోట విజయలక్ష్మి (సహ-రుణగ్రహీత), D.No. 20-471, కాలేజ్ రోడ్, గర్మిళ్ళ, మంచిర్యాల, తెలంగాణ-504208,
5) Ms. తోట స్వప్న (సహ-రుణగ్రహీత), D.No. 20-471, కాలేజ్ రోడ్, గర్మిళ్ళ, మంచిర్యాల, తెలంగాణ-504208,
6) శ్రీ తోట ఉదయ్ కుమార్ (సహ-రుణగ్రహీత), D.No. 20-471, కాలేజ్ రోడ్, గర్మిళ్ళ, మంచిర్యాల, తెలంగాణ-504208.
డియర్ సర్/ మేడమ్,
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు
Reg: తోట కిరణ్ కుమార్ (రుణగ్రహీత), శ్రీమతి తోట రాజ్యలక్ష్మి (సహ-రుణగ్రహీత), శ్రీ తోట సాంబయ్య (తనఖాదారు & సహ-రుణగ్రహీత), Ms. విజయలక్ష్మి (సహ-రుణగ్రహీత), Ms. తోట స్వప్న (సహ-రుణగ్రహీత), శ్రీ తోట ఉదయ్ కుమార్ (సహ-రుణగ్రహీత), నివాసం: D.No. 20-471, కాలేజ్ రోడ్,